# నిర్ణయం

## 'ఇందూరమణ'

ఇంట్లో అంతా హడావిడిగా ఉంద

పూర్వం వాళ్ళు నలుగురైదుగురు పెద్ద మనుషులు కూడా వచ్చారు మా నాన్నగారు ఇంకా ముస్తాబులోనే ఉన్నారు అమ్మ ప్రయాణం అంటే అందరి కంటే ముందు తనే తయారయి కూర్చుంటుంది

మా 'ఆవిడ' ఇంటికొచ్చిన అతిథులకు ఫలహారాలు అందిస్తోంది

ఆ రోజు –

మా తమ్ముడికి పెళ్ళి సంబంధం కోసం వైజాగ్ బయల్దేరుతున్నారు అమ్మాయిని మా వాడు చూడ్డం అయింది మా ఇంట్లో వాళ్ళు కూడా అమ్మాయిని చూసి ఓకే అయిందనిపించారు ఇప్పుడు వెళ్తున్నది నిశ్చయ తాంబూలాలు తీసుకోవడం కోసం

మా ఇంట్లో వాళ్ళేకాక పూర్వం కొందరు పెద్దమనుషులు – మా బంధువుల్లో నలుగురు ముత్తయిదువులు కూడా బయలుదేరుతున్నారు

మా నాన్నగారు నన్ను కూడా రమ్మన్నారు. నేనెందుకు? పెద్దవాళ్ళు వెళ్ళి ఖాయపర్చుకు రావలసిన విషయం అదే అన్నాను నేనెందుకండీ' అంటే కోప్పడి మరి లాక్కెళ్ళారు

ఇంతకు పూర్వం మేం సింహాచలంలో ఉండే వాళ్ళం మా నాన్నగారికి రాజమండ్రి ట్రాన్స్‌ఫర్ కావడంతో విశాఖపట్నమే మర్చిపోయాం

దాదాపు నాలుగేళ్ళు దాటిపోయింది మేం వైజాగ్ ప్రాంతం విడిచిపెట్టి

అదృష్టవశాత్తు మా తమ్ముడికి విశాఖ నుండి పెళ్ళి సంబందం వచ్చింది ఆ సంబంధం కూడా మా వాళ్ళకి నచ్చడం అంతా యాదృచ్ఛికంగా అనుకోకుండా జరిగిపోయింది.

కక్కొచ్చినా కళ్యాణమొచ్చినా ఆగదంటారు ఇదేనేమో?!

మేం వైజాగ్‌లో అడుగు పెట్టేసరికి ఆరయింది మా నాన్నగారికి తెలిసిన వాళ్ళింటికి వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకొని తయారయి పది గంటలకు అమ్మాయి వాళ్ళింటికి వెళ్ళాం

కంచరపాలెం మెట్టు దగ్గరుంది వాళ్ళిల్లు ఇల్లు బాగానే ఉంది బాగా ఆస్థిపరుల్లానే ఉన్నారు వాళ్ళలాగే ఇల్లు కూడా హుందాగా డబ్బున్న వాడి దర్పంలా దర్జాగా ఉంది

మర్యాద కూడా బాగా చేసారు!

మా తమ్ముడు నాన్నగారు ఇంతకు ముందొచ్చి సర్టిపై చేసెయ్యడంతో అమ్మాయిని అలంకరించకుండా మా ముందు కూర్చోబెట్టారు

ఇంకా ముహూర్తం ఆసన్నమవలేదని ఏవో ఆస్థుల గొడవలు మాట్లాడుకుంటున్నారు మావాళ్ళు – వాళ్ళు కలిసి

టీ పాయ్ మీదున్న వారపత్రిక తీసి చదువుతూ కూర్చున్నాను ఎందుకో అప్రయత్నంగా ఆ అమ్మాయి కేసి తేరపారా చూసాను అసలు అంతవరకూ ఆ అమ్మాయిని నేను సరిగ్గా చూడ్లేదు ఎక్కడో?ఎప్పుడో? ఆ అమ్మాయిని చూసిన గుర్తు నా జ్ఞాపకాల పొరల్లో మరచిపోలేని సంఘటన అది

నాలుగేళ్ళ క్రితం !

ఆ సంఘటన గుర్తొచ్చేసరికి ఉలిక్కిపడ్డాను

మళ్ళా – ఆ అమ్మాయి కేసి పరిశీలనగా చూసాను

'ఆ అమ్మాయే! అదే మొహం! అదే అమాయకత్వం! అవేకళ్ళు! కానీ, అప్పటి కంటే ఇప్పుడు కొంచెం లావుగా ఉంది. అప్పుడు పదిహేనేళ్ళ అమ్మాయి. ఇప్పుడూ –?!

ఏం చేయాలి?

నా మెదడు మొద్దుబారిపోయింది

ఏం చెయ్యడానికి పాలుపోవటం లేదు అలా చూస్తూ కూర్చోవడానికి మనస్కరించటం లేదు చూస్తూ చూస్తూ తమ్ముడి జీవితం నాశనం కావడం తనకి మాత్రం ఇష్టమా?

ఏం చేయాలి? ఏం చేస్తే తమ్ముణ్ణి రక్షించుకోగలుగుతాడు?

నా ఆలోచన్లు అప్రయత్నంగానే గతం కేసి మళ్ళాయి

* * * *

బస్సులన్నీ మహా రద్దీగా ఉన్నాయి

నా మనసు కూడా అలాగే ఉంది ఉదయం నుండి తిండీ తిప్పలు లేకుండా తిరగటం వలన మనసు చికాకుగా ఉంది మార్కెట్లో కూడా జనాలు ఈగల్లా మూగి ఉన్నారు అసలే ఆదివారం కార్తీక మాసంలో పిక్‌నిక్ సీజన్ లాగా ఉంది మార్కెట్టంతా

ఆవురావురు మంటూన్న ఆలోచన్లతోటి మార్కెట్టు నుండి పోస్టాఫీసుకు నడక సాగించాను

ఆరో నెంబరు సిటీ బస్సు అరవ సినిమా రిలీజులాగా హఠాత్తుగా నా ముందొచ్చి ఆగింది

బస్సు ఆగాక గాని నేను ఎక్కడకు చేరుకున్నానో ఏమైపోతున్నానో తెల్సుకోలేక పోయాను పోస్టాపీసు సెంటర్లో బస్సుస్టాప్ దగ్గరకు వచ్చాను


ఆరో నెంబరు మా రూటుబస్సే!

జనాల్ని చీల్చుకుంటూ బస్సెక్కి నిలబడ్డాను సీటు దొరికితే కూర్చుందును అప్పటికే నా ముందర బస్సెక్కిన వాళ్ళు సీట్లు సర్దేసుకున్నారు.

కిక్కిరిసిన ప్రయాణీకులోటి బస్సు నెమ్మది నెమ్మదిగా కదల్లేక కదులుతూ వేగం పుంజుకుంది

కండక్టర్ టిక్కెట్టు టిక్కెట్టు అంటూ అర్చుకుంటూ నా ముందర కొచ్చాడు

సింహాచలం! అంటూ రూపాయి ఇచ్చాను





కండక్టర్ టిక్కెట్టు ఇచ్చాడు ఇంకెవర్నో టిక్కెట్టు అడుగుతున్నాడు

ఎయ్' పాపలూ' మిమ్మల్నే' ఎంత సేపు గొంతు చించుకున్నా పలకరేం?' ఏయ్' మిమ్మల్నే' ఒక్కసారి గట్టిగా కేక పెట్టాడు కండక్టర్

ఉలిక్కి పడ్డాను

ఎవరో ఇద్దరమ్మాయిలు సీట్లో కూర్చొని ఏదో మాట్లాడుకుంటున్నారు కండక్టర్ టిక్కెట్టు టిక్కెట్టు అని ఎంత అరచినా వారి ద్యాసలో వారున్నారు గాని పలకలేదు

కండక్టర్ కేకలకి జనమంతా ఆ అమ్మాయిల కేసి దృష్టి కేంద్రికరించారు

మళ్ళా అరిచాడు పాపం' కండక్టర్'

అప్పుడు తేరుకొని ఇద్దరూ ఒకేసారి పాస్ అన్నారు

అలా అని చెప్పొచ్చుగా ఉలకాపలక్కుండా మీ ద్యాసలో మీరుంటే నా డ్యూటీ గతేం కాను తల్లుల్లారా' అని నవ్వుకుంటూ వెళ్ళి పోయాడు

కండక్టర్

వాళ్ళేం మరి మాట్లాడలేదు వాళ్ళ మానాన వాళ్ళు మళ్ళా మాటల్లోకి దిగారు

బస్సులో ఉన్న ఇద్దరు ముగ్గురు కుర్రాళ్ళు మాత్రం ఆ అమ్మాయిల కేసి రెప్ప వేయకుండా చూస్తున్నారు

నాకు ఇంకా అప్పటికి పెళ్ళి కాలేదు

ఉద్యోగం మాత్రం చేస్తున్నాను సహజంగా నాది పెద్దల తరహా! ఏనాడూ కుర్రాడిలా కుర్రవేషాలెయ్యలేదు

ఆ అమ్మాయిల సీటుకు జేరగిలబడి నిలబడ్డాను

ఆ అమ్మాయిలు మాత్రం ఎవర్నీ పట్టించుకోకుండా తమ ధ్యాసలో తామున్నారు

నాకు తెలియకుండానే వాళ్ళ మాటలు వింటున్నాను ఉన్నట్టుండి అదిరి పడ్డాను

ఈ సారి నేను కావాలనే నా దృష్టిని మెదడుని చెవుల్ని ఆలోచన్లని వాళ్ళమీద కేంద్రీకరించాను

నిజంగా రాస్కెల్ వాడింత దగా చేస్తాడనుకోలేదు?

నేను మాత్రం ఊహించానా?!

అయినా ఇదంతా నీ వల్లే జరిగింది?!

నాకేం తెలుసు మంచి వాడను కున్నాను

నేనూ అలాగే అనుకున్నాను మోసపోయాను

నీకేం? నేను కదా సర్వ నాశనమయ్యాను

నాకేం తెలుసు? నువ్వు వాడి వల్లో చిక్కిపోయావని రోజూ వాడి గురించి నువ్వు మంచిగా చెప్తుంటే మీ ఇద్దరిదీ మామూలు పరిచయం అనుకున్నాను కానీ ఇలా శారీరకంగా కూడా ఒకటైపోయారని తెలుసుంటే వాడితో సినిమాలకి షికారులకి వెళతానా?

వాడు నన్ను సినిమాకి రమ్మన్న రోజున నీకు తెలిసి

నీ సలహాతోనే వాడు నన్ను సినిమాకి రమ్మన్నాడనుకున్నాను నువ్వు వాడి గురించి మంచిగా చెప్పబట్టే నేనా రోజు వాడి మోసపు మాటలకు లొంగి పోయాను

నాతో నీ గురించి ఏమన్నాడనుకున్నావ్! నాకు ఆ అమ్మాయిని చూస్తుంటే చనిపోయిన మా చెల్లెలు గుర్తొస్తోందనేవాడు నిజమే అనుకున్నాను నిన్ను పరిచయం చేసాను

నాకు మతి పోయింది

ఆ అమ్మాయిల్ని పరీక్షగా చూసాను

ఇద్దరికీ పదహారు సంవత్సరాల కంటే ఎక్కువ ఉండదు వయసు కానీ వాళ్ళ మాటలు మాత్రం ఎంతో దీనంగా దైన్యంగా ఉన్నాయి వాళ్ళ మొహాల్లోకి పరిశీలనగా చూసాను

వాళ్ళల్లో ఏకోశానా సంతోషం గాని సందడిగాని కన్పించలేదు పదహారేళ్ళ వయసు పిల్లల్లో ఉండాల్సిన లక్షణాలు వాళ్ళల్లో ఎక్కడా కానరావటం లేదు

మొహం పీక్కుపోయి కళావిహీనంగా ఉంది

కళ్ళల్లో అసలు చురుకుదనమే కరువయింది

పదహారేళ్ళ పరువాల పడుచులా వీళ్ళు!

నాలోని మనిషి తాలూకా మనసు జాలిగా వాళ్ల వైపు చూసింది

వీళ్ళు ఏదో తప్పటడుగు వెయ్యబోతున్నారు

వీళ్ళని ఈ సమస్య నుండి ఈ అగాధం నుండి రక్షించాలి

మళ్ళా- వీళ్ళని మామూలు మనుషుల్ని చేయాలి వాళ్ళ గాయాలని మాపి వాళ్ళ గొంతులో గేయాలు పలికించాలి!

మీరు చేసింది తప్పు కావచ్చు కానీ మీరు తెలిసి చేసిన తప్పు కాదది ఒక కామాంధుడి మోసానికి ఒక మోసగాడి వంచనకి నిర్దాక్షిణ్యంగా బలైపోయిన అబలలు మీరు ఏమీ తెలీని పసికందులు తెలిసి చేసిన తప్పయితే శిక్షుంటుంది తెలియక చేసిన నేరానికి ఏ శిక్షాస్మృతిలోనూ తీర్పు వ్రాయబడలేదు

మీ పశ్చాత్తాపమే మీరు తెలియక చేసిన తప్పుకి శిక్ష మీ వయసులో మీ లాగే కొందరు తప్పటడుగులు వేయడం సహజం ఆ మాత్రం దానికి మీరిలా బాధపడి బావురు మనక్కర లేదు

మీ తప్పు మీరు తెలుసుకుంటే చాలు ఇలాంటి తప్పు మరెప్పుడూ జరక్కుండా జాగ్రత్త పడితే మీకే మేలు!

ఇదేదో మహాఘోరాపరాధంలా ఈ పొరపాటుకు ఆత్మహత్యే శరణ్యంగా తలచకండి

చిన్నప్పుడు తెలియక ఎర్రగుంది కదా అని నిప్పును చేత్తో అంటుకుంటారు కాలుతుంది మచ్చగా మిగులుతుంది ఆ తర్వాత మరిక జన్మలో నిప్పును చేత్తో తాకరు దాని జోలికి వెళ్ళరు కొన్నాళ్ళకి మచ్చకూడా మాయమౌతుంది ఆ అనుభవం మాత్రం మిగులుతుంది

మీరూ అంతే! మీరు చేసిన తప్పు కూడా అలాగే కాలి మాయమైపోతుంది

ఆలోచిస్తూ నిలబడ్డాను

ఆ అమ్మాయిల్ని ఆదుకోవాలి వాళ్ళను ఆ ఆపదనుండి రక్షించాలి ఎలా?


బస్సులో మాట్లాడితే అందరూ వింటారు సభ్యత కాదు

వాళ్ళు ఎక్కడ దిగుతారో చూసి వాళ్ళ వెనుకనే తనూ బస్సు దిగి వాళ్ళని ఫాలో అయి మాట్లాడితే

సరి వాళ్ళ సమస్యలు వాళ్ళ నుండే విని తనప్పుడు తన సలహా చెప్పడం సబబుగా ఉంటుంది

వీలయితే వాళ్ళకు తను సహాయం కూడా అందించాలి

అమ్మాయి లిద్దరూ ఇంకా గుసగుసలాడుకుంటూనే ఉన్నారు.




వాళ్ళను ఓరకంట కనిపెడుతూ నిలబడ్డాను

సరిగ్గా నిలబడలేరా?! విసుగ్గా అని నాకేసి కళ్ళెర్ర జేస్తూ చూసింది మోసపోయిన మొదటమ్మాయి ఆ అమ్మాయే సర్వస్వం అర్పించి ఆ మోసగాడ్ని నమ్మి బలైపోయింది

నన్నే అంది నేను వాళ్ళ సీటుకు జేరగిలబడి నిలబడ్డాను. వాళ్ళ శరీరానికి బహుశా నా శరీరం తగిలి ఉంటుందేమో!! ఏమో!

సరిగ్గా నిలబడ్డాను

ఆ అమ్మాయి అలా అనే సరికి బస్సులో అందరూ నావైపే అదోలా చూడటం మొదలు పెట్టారు నేను కావాలనే ఆ అమ్మాయిలకి 'టచ్' ఇచ్చుంటానన్న నమ్మకం బస్సులో అందరి మొహాల్లోనూ కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది

కంచరపాలెం మెట్టు దగ్గర బస్సు ఆగింది

ఆ అమ్మాయిలు బస్సుదిగుతున్నారు

# ధర్మపథం



## సంస్కృత భాషావ్యాప్తి

సంస్కృతానికి సురబారతి అనే పేరు ఉన్నది అంటే దేవబాష అని అర్థం అంటే అది పవిత్రమైన బాష అన్నమాట

అది ఒకప్రాంతానికి చెందేది కాదు అన్ని ప్రాంతాల వారూ అన్ని దేశాలవారూ దానిని ఆదరిస్తారు మన ప్రాచీన విజ్ఞానమంతా సంస్కృత గ్రందాలలో నే ఇమిడి ఉన్నది అందువల్ల బారతదేశ మంతటా ఇది మిక్కిలి వ్యాప్తిలో ఉండినది పాశ్చాత్యులు పాలకులుగా ఉన్న కాలంలో ఆంగ్లబాషకు ప్రాముఖ్యం కలిగి ఇది అలక్ష్యం చెయ్యబడినది

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పిదప, తిరిగి దీనిపైకి దృష్టి మళ్లినది చాలా ప్రాంతాలలో సంస్కృత భాషాభివృద్ధికి ప్రయత్నాలు జరిగాయి కాని, ప్రాంతీయ బాషాబిమానం తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో, దీని మూలంగా మాతృబాషకు బంగం కలుగుతుందన్న బెదరు కొద్దీ దీని ప్రచారానికి అడ్డం కులు కలిగించబడ్డాయి దీనిప్రచారం ఉన్న ప్రాంతాలలో మాతృ బాషకు ఎలాటి దెబ్బ కలగలేదనే సంగతిని ఆ తీవ్ర బాషాభిమానులు గమనించలేదు ఒక విద్యలో ఆరితేరిన వాడు మరొక విద్యను అబ్యసిస్తే మొదటి విద్యకు మెరుగు కలుగుతుంది కాని హాని కలగదు ఎన్ని విద్యలనైనా నేర్చుకో-వచ్చును ఆసక్తి మాత్రం ఉండాలి సంస్కృతం విషయంలో నూ అంతే

ఈ విషయాన్ని గమనించే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంస్కృత భాషా వ్యాప్తికి దో హదం జరుగుచున్నది చాలా ప్రాంతాలలో పారశాలల్లో నిర్బంధంగా సంస్కృతం బో దించ బడుతున్నది కాని పారశాల చదువు ముగిసిన తర్వాత దానిపై శ్రద్ధ చూపబడడం లేదు పారశాలల్లో సంస్కృత బాష నిర్బందంగా బో ధించినప్పుడే అది ప్రచారాన్ని పొందగలదు ప్రారంభ దశలో పిల్లలను ఆకర్షించడానికి ఇంగ్లీషులో ఉన్నట్టు రంగు రంగుల బొమ్మలతో చిన్న చిన్న పదాలతో పెద్ద పెద్ద అక్షరాలతో అకారాది క్రమంలో ఆకర్షణీయంగా పుస్తకాలు తయారు కావాలి వాటిని తయారు చెయ్యడానికి ఖర్చు ఎక్కువే కావచ్చు ఆ వ్యయాన్ని ప్రభుత్వం సంస్కృతం ప్రచారం చేసే ఉదార సంస్థలు భరించి, తక్కువ వెలకే అవి అందుబాటులో ఉండేటట్టు చూడాలి శ్లోక పఠనంలోనూ కథలు వ్యాసాలు రచించడంలోనూ పోటీలు పెట్టి బహుమతులియ్యాలి ఇలా చేస్తే చాలామంది పిల్లలు సంస్కృతం నేర్చుకొనుటకు ముందుకు వస్తారు శ్రద్ధ కూడా కలుగుతుంది

సురబారతీ సమితి వంటి సంస్థలు, రేడియోలు సంస్కృత బాషావ్యాప్తికి బహుముఖాల ప్రయత్నిస్తున్నవి వారి ప్రచురణలు పెద్ద వారికి బాగా ఉపయోగ పడతాయి చిన్న పిల్లలకు మాత్రం సంస్కృతబాషాసక్తికి ముందు చెప్పిన పద్ధతులే ఎంతో అనుకూలాలు ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు ఇతర సంస్థలు కూడా గట్టి ప్రయత్నం చెయ్యాలి దీనివల్ల తప్పక ప్రయోజనం ఉంటుంది

–బులుసు వేంకట రమణయ్య

# నిర్ణయం

ఏం చెయ్యడం? దిగడమా? మానడమా?
క్షణం ఆలో చించాను

నేను దిగాల్సిన స్టేజ్ ఇంకా చాలా దూరం ఉంది సగం దూరం కూడారాలేదు టిక్కెట్టు కూడా తీసేసాను

ఆ అమ్మాయిల వైపు చూసాను

వాళ్ళల్లో అసలు చైతన్యమే లేదు శవాల్లా అచేతనంగా దిగుతున్నారు

మరిక ఆలో చించలేదు వాళ్ళ వెనుకే బస్సు దిగేసాను నేను దిగి ది గ్గానే బస్సు ముందుకు పరుగు లెట్టింది ఎవరో తరుముతున్నట్టు

ఆ అమ్మాయిలు తలలు వంచుకొని నడుస్తున్నారు వాళ్ళ వెనుకగా పరిసరాలని గమనిస్తూ నడుస్తున్నాను

ఎవరూ మమ్మల్ని గమనించటం లేదు

అడుగులు వడివడిగా వేసి ఆ అమ్మాయిల ప్రక్కకు వెళ్ళాను

ఎక్స్క్యూజ్‌మీ! మీరేదో సమస్యతో సతమత మౌతున్నట్టున్నారు నేను తెలుసుకోవచ్చా?! నమ్రతగా నెమ్మదిగా సంస్కారం ఉట్టి పడే లో గొంతుతో అన్నాను

ఓ అమ్మాయి నావైపు కొరకొరా చూస్తూ చెయ్యెత్తి చాచి నా చెంపమీద బలంగా కొట్టింది. నాకు కళ్ళు బైర్లు గ్రమ్మాయి

రాస్కెల్స్! ఆడపిల్ల కనిపిస్తే చాలు, ఎంత పని ఏదో విధంగా వశపర్చుకోవాలని చూస్తారు " ఆమె గొంతులో ఉక్రోషం

ఆ అమ్మాయే! మగాడ్ని నమ్మి సర్వస్వాన్ని కోల్పోయిన అమాయకురాలు ఆ క్షణం ! ఆ అమ్మాయి కళ్ళల్లో ఏదో వెలుగు ఏదో దివ్య రహస్యాన్ని ఛేదించి సాధించిన ఘనత ఆమె మొహంలో కన్పించింది నాకాక్షణం!

ఇదే ట్రీట్ మెంట్ అప్పుడు ఆ రాస్కెల్‌కి ఇచ్చుంటే మనకీరోజు ఈ మనస్తాపం ఉండేదికాదు మరో అమ్మాయి అంది

నాకు మతి పోయింది

నా నేరమేమిటో అర్థం కాలేదు

అయో మయంగా వెనక్కి తిరిగాను

* * * * *

ఎవరో బుజం మీద గట్టిగా చరిచే సరికి ఉలిక్కిపడ్డాను

తాంబూలాలు పుచ్చుకుంటున్నాడు మానాన్న ఆమెకు తండ్రి లేడట ఆమె మేనమామే దగ్గరుండి కార్యక్రమాన్ని జరిపిస్తున్నాడు

తాంబూలాలు పుచ్చుకోబోతున్న మా నాన్న దగ్గరకు జరిగాను ఏదో చెప్పాలన్న ఆత్రుత! కానీ నోరు పెగల్లేదు

ఆ క్షణం ఎందుకలా మౌనంగా మునిలా శిలలా, అచేతనంగా అయోమయంగా కూర్చుండిపోయానో!! నాకిప్పటికి అర్థంకాదు

తాంబూలాలు తీసేసుకున్నారు

మేం తిరుగు ప్రయాణం అయ్యాం!

ఆ తర్వాత ---

ఆ క్షణం నా మౌనమే మంచిదయిందని–అదే ఆమె విషమ పరిస్థితికి పరిష్కారమని-- నేను చేసింది మంచే అని న్యాయమే అని మనస్ఫూర్తిగా అనుకున్నాను

గుండెల్నిండా గాలి పీల్చుకున్నాను □